క్లుప్తంగా

కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా శ్రీనివాస్



నియామక పత్రాలు అందుకుంటున్న కమిటీ సభ్యులు

మోటకొండూర్: కాంగ్రెస్ చాడ గ్రామ నూతన కమిటీ ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా జెట్ట మహేందర్, గుర్రాల పాండు, ప్రధాన కార్యదర్శిగా చందుపట్ల మహేష్, గంధమల్ల శ్యాం, కార్యదర్శిగా పంగ చిరంజీవి, పబ్బతి జయంత్‌రెడ్డి, కోశాధికారిగా వనం శ్రీధర్, గుండ్లపల్లి చిన్నవెంకటేష్, సలహాదారుగా యాదిరెడ్డి, యాదగిరి, లింగారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నూతన గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్‌కు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చాడ శశిధర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, వీసం వెంకటేష్, అంజయ్య పాల్గొన్నారు.

ఓబీసీ సెల్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా కడెం లింగస్వామి

చౌటుప్పల్ : కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా మండల పరిధిలోని పంతంగి గ్రామానికి చెందిన కడెం లింగస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు గోద రాహుల్ ఆదివారం నియామకపత్రాన్ని అందజేశారు.

విజయ డెయిరీ చైర్మన్ ఎన్నిక

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని చిన్న కందుకూరు గ్రామ విజయ డెయిరీ చైర్మన్‌గా గవ్వల సిద్దులును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా నియమితులైన కల్లెపల్లి మణెమ్మ, మల్లస్వామి, సంజీవయ్య, రమణ, ఉప్పలయ్య, శ్రీనివాస్, రాజయ్య, స్వామి, శ్రీనివాస్‌రెడ్డిలు చైర్మన్‌ను సన్మానించారు.

కో ఆప్షన్ మెంబర్‌గా పులిపలుపుల మహేష్

ఆలేరురూరల్ : కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం కోఆప్షన్ మెంబర్‌గా పులిపలుపు మహేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఆ సంఘం అధ్యక్షుడు గానగాని శంకర్ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నర్సింహులు, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, విద్యాసాగర్, రాము, ప్రవీణ్, సీసా సత్తయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

దత్తాయపల్లిలో వైద్యశిబిరం

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో గొప్ప లింగారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు డాక్టర్ సురేందర్ వైద్య బృందం ఆధ్వర్యంలో బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్నకూచి రాంమోహన్‌శర్మ, ఎంపీటీసీ సభ్యులు గిద్దే కరుణాకర్, మాజీ సర్పంచ్ అనిల్, కిషన్‌యాదవ్, వార్డు సభ్యులు చంద్రయ్య, క్రిష్ణ పాల్గొన్నారు.

ముస్లింలకు క్షమాపణ చెప్పాలి

భువనగిరిటౌన్ : ముస్లింలను కించపరిచే విధంగా మాట్లాడిన మంత్రి హరీష్ రావు ముస్లింలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీయొద్దీన్‌ఘోరీ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ముస్లింలను ఫకీర్లు అని తక్కువ చేసి మాట్లాడడం సరికాదన్నారు. కార్యక్రమంలో రేవంత్ రెడ్డి అభిమాన సంఘం అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్, మొహమ్మద్ వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

ఆత్మకూరు(ఎం): హరితహారంలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని సర్పంచ్ జన్నాయికోడె నగేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, బిల్ కలెక్టర్ సుదర్శన్, సీసీ వెంకన్న, సత్యనారాయణ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్ద కందుకూరులో ఆదివారం హరితహారం మొక్కలను సర్పంచ్ బీమగాని రాములు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ



బోనాలను ఎత్తుకుని వస్తున్న మహిళలు

బీబీనగర్: మండలంలోని రాయరావుపేట గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి, ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, సర్పంచ్ బొర్ర సంతోషరమేష్ పూజలు చేశారు.

వృద్ధాశ్రమానికి ఆవు దానం

భువనగిరి : మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల అనాథవృద్ధాశ్రమానికి రాజాపేట మండలం దూదివెంకటాపురం గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దుంబాల ప్రతాప్‌రెడ్డి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు పాడి ఆవు, దూడను దానంగా ఇచ్చారు. కార్యక్రమంలో వెంకటేష్, సత్తిరెడ్డి, గోపిచారి, రాజు, మల్లయ్య ఉన్నారు.

మురుగు పారదు.. కంపు వదలదు

- ఇందిరమ్మ కాలనీలో మురుగు సమస్య
- కాలనీ శివారు వరకే ఉన్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ
- ఇన్నాళ్లూ ఓ వెంచర్ గుండా పారి వాగులో కలిసిన మురుగు
- ఇటీవల మురుగునీరు రాకుండా మట్టి కుప్పలు పోసిన వెంచర్ యాజమాన్యం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



కాలనీలో నిలిచిపోయిన మురుగు నీరు



ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు (ఫైల్)

బీబీనగర్ : మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీవాసులు మురుగు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలోని ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరంతా వెళ్లేందుకు ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పైప్‌లైన్‌ను కాలనీ శివారు వరకు వేసి వదిలేశారు. దీంతో మురుగునీరంతా కాలనీ శివారులో ఉన్న ఓ వెంచర్ గుండా వెళ్లి కొద్ది దూరంలో గల వాగులో కలుస్తున్నాయి. దీంతో ఇన్నాళ్లు ఏ సమస్య తలెత్తలేదు. ఇటీవల వెంచర్ యాజమాన్యం కాలనీలో నుంచి వచ్చే డ్రెయినేజీ నీరంతా తమ వెంచర్‌లోకి ఎలా వదులుతారంటూ వెంచర్ గుండా మురుగు నీరు వెళ్లకుండా మట్టికుప్పలు పోశారు. దీంతో మురుగు నీరు బయటకు వెళ్లకపోవడంతో మురుగునీరంతా కాలనీలోని వీధుల్లో పారుతోంది.

వీధుల్లో పారుతున్న మురుగు

కాలనీలోని మురుగునీరంతా వెళ్లకుండా మట్టి పోయడంతో డ్రెయినేజీలు నిండి మురుగు నీరంతా రోడ్లపై పారుతోంది. కాలనీ వాసులు మురుగు నీటి నుంచే దుర్వాసనను భరించలేక ఇబ్బందులు పడుతున్నారు. దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తుండడంతో అనారోగ్యాల పాలవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. దీనికి తోడు వర్షాలు కురుస్తుండడంతో ఇంటి నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని తాగునీరు సైతం కలుషితమవుతుందని వాపోతున్నారు. సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు తహసీల్దార్, ఎంపీడీఓలకు వినతి పత్రాలు అందజేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఇందిరమ్మ కాలనీ వాసులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



కాలనీ నుంచి మురుగు నీరు వెళ్లకుండా వెంచర్ యాజమాన్యం మట్టి కుప్పలు పోయడంతో డ్రెయినేజీ మురుగునీరంతా ఎక్కడికక్కడ నిలిచిపోయింది. దీంతో అనారోగ్యాల పాలవుతున్నాం. దుర్వాసను భరించలేక, రాకపోకల విషయంలో రోజు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం.

– పిట్టల శ్రీనివాస్, కాలనీవాసి

అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుపుతా : ఎమ్మెల్యే

చౌటుప్పల్ : అభివృద్ధిలో చౌటుప్పల్ మున్సిపాలిటీని అగ్రస్థానంలో నిలుపుతానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని 10వ వార్డులో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ అదే వార్డు నుంచి ముత్యాల శంభారెడ్డి వ్యవసాయక్షేత్రం మీదుగా వలిగొండ రోడ్డు వరకు చేపట్టే ప్రధాన మురికి కాలువ రూట్‌ను రైతులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు బొడిగె అరుణబాలకృష్ణ, ఎండీ.బాబాషరీఫ్, దండ హిమబిందుఅరుణ్‌కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్ చారి, తాడూరి పరమేష్, బాలరాజు, ఖదీర్, చాంద్‌పాష, నరేష్, యాదయ్య, రవి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ఆజాద్‌కు నివాళి

భువనగిరిటౌన్ : పట్టణం లోని జిల్లా గ్రంథాలయ సంస్థలో చంద్రశేఖర్ ఆజాద్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ జెడల అమరేందర్ గౌడ్, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడ్ల రాజేందర్ రెడ్డి, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, జిట్టా వేణుగోపాల్ రెడ్డి, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామంలో చంద్రశేఖర్ చంద్రశేఖర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు , శివకుమార్, చంద్రయ్య, చింతల నరేందర్, గణేష్, చరణ్, యశ్వంత్, శివరాం, తనుష్, తిలక్, హర్షిత్, అక్షిత పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమానికి కృషి

రామన్నపేట : పాడిరైతుల సంక్షేమానికి కృషి చేస్తానని నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన 43మంది పాల ఉత్పత్తి దారులకు తన తల్లితండ్రులు మందడి మల్లారెడ్డి–వెంకటమ్మల జ్ఞాపకార్థం పాలక్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాల సుజాత, చైర్మన్ జెట్టి వరమ్మ, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లం సతీష్, చల్ల సత్యప్రకాష్, రవి, నోముల దశరథ, పర్వతాలు, ఎల్లయ్య, కడారి శ్రీను, రాజు, భాషయ్య, విజయ్, డైరెక్టర్లు పార్వతమ్మ, విజయలక్ష్మీ, అండాలు, గంగమ్మ, పద్మ, ఫీల్డ్‌సూపర్‌వైజర్ రాంరెడ్డి, సెక్రటరీ నోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనకు కేంద్రమే బాధ్యత వహించాలి



ఆలేరురూరల్ : మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



సంస్థాన్ నారాయణపురం : రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

ఆలేరురూరల్ : మణిపూర్ ఘటనకు కేంద్రమే బాధ్యత వహించాలని పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్.సీత అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వేగేటు చౌరస్తా వద్ద ప్రధానమంత్రి మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, బాలకృష్ణ, వెంకటేష్, శివ, కుమార్, రాము పాల్గొన్నారు.

మోత్కూరు : మణిపూర్ ఘటనకు కేంద్రమే బాధ్యత వహించాలని బీఆర్ఎస్ నాయకుడు మర్రి అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మణిపూర్‌లో కృత్రిమ ఘర్షణలు చెలరేగి ప్రజలు భయభ్రాంతులకు లోనవుతుంటే మోదీ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

సంస్థాన్ నారాయణపురం: మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగింపు చేసి అత్యాచారం చేసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దోనూరి నర్సిరెడ్డి, దోనూరు నిర్మల, బాలకృష్ణ, గంగాదేవి భిక్షపతి, గుండు జయమ్మ, గుండు లింగస్వామి, మారయ్య, గుండు వెంకటయ్య, దశరథ, శివయ్య, రాజు, పుష్పమ్మ తదితరలున్నారు.

మహిళలకు రక్షణ కల్పించాలి

రామన్నపేట : మణిపూర్‌లోని మహిళలకు రక్షణ కల్పించాలని క్రైస్తవ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో మహిళలపై దాడులను నిరసిస్తూ ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ పిలుపు మేరకు ఆదివారం రామన్నపేటలో సువార్తసంఘం ఆధ్వర్యంలో శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రేపాల ప్రకాష్‌గుప్త, పిన్నపురాళ్ల జోసెఫ్, బి.ప్రభువరకుమార్, కొత్తపల్లి అబ్రహంకుమార్, జేఎస్ మార్టిన్, కొండలు, హిజ్కియా, క్రిష్ణమూర్తి, డేవిడ్, చిట్టిబాబు, మేరీజాన్, జేఎస్ స్తోత్రమ్మ, మరియమ్మ, జానకమ్మ, సుజాత, సువర్ణ, రిబ్కా, వాణి, జానకి, లక్ష్మి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మణిపూర్ ఘటనకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మోదీ ప్రభుత్వంలో మత ఘర్షణలు, అల్లర్లు, దళితులపై, మైనార్టీలపై దాడులు, మహిళలపై అత్యాచారాలు, వేధింపులు ఎక్కువయ్యాయని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు రచ్చ గోవర్ధన్, మల్లెల శ్రీశైలం, ఎర్కల పాపయ్య, చెరుకు శ్రీరాములు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



వలిగొండ : యువకుల నుంచి దరఖాస్తులు సేకరిస్తున్న అనిల్‌కుమార్ రెడ్డి



భువనగిరిటౌన్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

వలిగొండ : డ్రైవింగ్ లైసెన్స్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని డీసీసీ అధ్యక్షుడు అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కుంభం ప్రేమలత శ్రీనివాస్ రెడ్డి సాంఘిక సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ఆయన సందర్శించి యువత నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, పాశం సత్తి రెడ్డి, గరిసె రవి, కంకల కిష్టయ్య, పల్లెర్ల సుధాకర్ , రాజు, పాలకుర్ల వెంకటేష్, బైరు సైదులు, బతిని సైదులు,మైసొల్ల ప్రవీణ్, ఎమ్మె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సౌజన్యంతో ఆదివారం ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణకోర్ కమిటీ అధ్యక్షుడు భారత లవకుమార్, నాయకులు మర్రి నర్సింహారెడ్డి, గునిగంటి రమేశ్‌గౌడ్, కౌన్సిలర్ భానుమతివిష్ణు, మెరుగు శశికళ, గునిగంటి వెంకటేశ్, చేరాల సుధీర్, చెరుకు నరేశ్, జంగయ్య, మహేశ్, గణేశ్, జింకల కుమార్, జయసూర్య, బాలకృష్ణ, స్వామి పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేశం అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణంలోని పలు కూడళ్లలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తంగళ్లపల్లి రవికుమార్, ఎండీ మజహార్, పచ్చర్ల జగన్‌మోహన్, మహమ్మద్ రఫీ ఉద్దీన్, అవైస్, పిట్టల బాలరాజ్, జంగిటి వినోద్, గుర్రం శ్రీనివాస్, ప్రకాష్, ఆబేద్ అలీ, చందు పాల్గొన్నారు.

భక్తిభావంతో మానసిక ప్రశాంతత



స్వర్ణగిరి క్షేత్రంపై పూజలు చేస్తున్న జెడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : భక్తిభావంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని జెడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కక్కిరేణి గ్రామ శివారులోని స్వర్ణగిరి క్షేత్రంపై నూతనంగా నిర్మించిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన చేసి 40రోజులు పూర్తయిన సందర్భంగా కారంపూడి నర్సింహాచార్యుల ఆధ్వర్యంలో మండలపూజను నిర్వహించారు. విశ్వక్సేన, కలశ పూజలతో పాటు హోమం నిర్వహించారు. అష్టోత్తర శతకలశపూజను నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ ఉంద్ర లింగారెడ్డి, జిల్లాగ్రంథాలయచైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎంపీపీలు నూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, జెల్లా ముత్తిలింగం, జెడ్పీటీసీ తరాల బలరాం, ఎంపీటీసీ ఉంద్ర భాగ్యమ్మ, గాయకుడు నర్సిరెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా



భూదాన్‌పోచంపల్లి : దరఖాస్తులను స్వీకరిస్తున్న నాయకులు

భువనగిరి : పట్టణంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా ఆదివారం కొనసాగింది. పట్టణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. పట్టణంలోని రైతు బజార్ వద్ద ఏర్పాటు చేసిన డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో బీఆర్ఎస్ నాయకులు తాడూరి భిక్షపతి, ఇక్బాల్ చౌదరి, ఎండీ నయీం పాల్గొన్నారు. మండలంలోని తుక్కాపురం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు, సర్పంచ్ నోముల పద్మ, ఎంపీటీసీ రాసాల మల్లేష్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు పుట్ట వీరేష్, నల్లమాస సత్యనారాయణ, రాసాల శేఖర్ యాదవ్‌లు పాల్గొన్నారు. కూనూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాశం మహేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, దేవరాయ కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం, మండల ప్రధానకార్యదర్శి బాలనర్సింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రంయాదవ్, కిరణ్, సీత శ్రవన్, అంకం పాండు, అజ్జు, కొమ్ము శ్యామ్, తాళ్లపల్లి సతీష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992–93 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఒకరినొకను ఆప్యాయంగా పలుకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనర్సింహ రావు, శ్యాంసుందర్, పద్మయ్య, వెంకయ్య, భిక్షపతి, కౌశల్య, రజియాబేగం, జనార్దన్, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రాజాపేట : మండలంలోని బొందుగుల గ్రామానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను ఆదివారం ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్ల నాగరాజు అందజేశారు. కార్యక్రమంలో అబీద్, నర్సయ్య, బీరయ్య, సిద్దులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూరు గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ఉపేందర్, శేఖర్, శంకర్, వేణు, రాజేందర్, రాజు, భరత్ పాల్గొన్నారు.

ఈటల రాజేందర్‌ను కలిసిన నాయకులు

వలిగొండ : బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ , హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను ఆదివారం స్థానిక బీజేపీ నాయకులు కలిశారు . ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ జెండావిష్కరణ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, లింగస్వామి, సత్తయ్య, కృష్ణ, నర్సింహ, నాగయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

వలిగొండ : మండలంలోని ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఫొటోగ్రాఫర్లకు భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో విజయ్ కుమార్, గణేష్, రమేష్, శ్రీనివాస్, వెంకటేష్ , హరికృష్ణ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

భువనగిరి : మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన సోకం పాండు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బీజేపీ మండల కమిటి అధ్యక్షుడు నల్లమాస శేఖర్, తోటకూరి అశోక్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పంతంగి శివశంకర్ కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. గోశికస్వాతి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామంలో శ్రీ హనుమాన్ దేవాలయం ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ గూడ ఉపేంద్రరవీందర్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ పాండరి, కాసం నగేష్, మొగులాల్, గూడ మధు, వెంకన్న, లింగం, రాజు, శ్రీను, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కమిటీ హాల్ అభివృద్ధికి విరాళం

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ఎస్సీ కమిటీ హాల్ అభివృద్ధికి మండల కేంద్రానికి చెందిన బాలెంల సైదులు రూ.10వేల విరాళాన్ని ఆదివారం కమిటీ హాల్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పవన్, కర్ణాకర్, ఎటిజాల ప్రశాంత్, రాజు, పవన్, అరుణ్, సన్నీ, నిఖిల్ పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు

మోటకొండూర్: మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం అయ్యప్ప సేవాసమితి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాస్కరుణి రఘునాథరాజు, బచ్చ శ్రీశైలం, సిరబోయిన వెంకట్‌మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, భూమండ్ల శ్రీనివాస్, మల్లేష్‌గౌడ్, తండ మల్లేష్‌గౌడ్, చీరాల సత్యనారాయణ, విజయ్‌చందర్, వంగపల్లి మహేందర్, సందీప్ ఉన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె



భువనగిరి : సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న మల్లేశం

సాక్షి నెట్‌వర్క్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. సమ్మెలో భాగంగా పలు మండల కేంద్రాల్లో మోకాళ్ల పై నిల్చుని , బతుకమ్మ ఆడి, తమ నిరసన తెలిపారు. సమ్మెకు పలువురు నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. పంచాయతీ కార్మికులు 18 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గ్రామాల్లో చెత్త పేరుకుపోయి రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికులతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా తిలక్ జయంతి



నివాళులర్పిస్తున్న ఉత్సవ సమితి సభ్యులు

భువనగిరి : భువనగిరి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు పట్నం కపిల్, వల్లబోజు సతీష్, కాసుకుంట్ల రమేష్, రాళ్ల బండి కృష్ణామాచారి, గీసా కోండల్, రాజు, మల్లికార్జున్, దేవరకొండ నర్సింహ చారి, రత్నపురం శ్రీశైలం, భిక్షపతి, కుమార్, మధుసూదన్‌రెడ్డి,మల్లేష్ పాల్గొన్నారు.

మోతీరాంతండాలో తీజ్ పండుగ

తుర్కపల్లి: మండలంలోని మోతీరాంతండాలో ఆదివారం తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి పాల్గొని తీజ్ బుట్టలను ఎత్తుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బిచ్చునాయక్, ఎంపీటీసీ సభ్యులు ప్రతిభారాజేశ్‌నాయక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్ గౌడ్, నాయకులు అశోక్, యాదగిరి, సురేష్, లక్ష్మన్, హరికుమార్, రమేష్, శ్రీనివాస్‌నాయక్, వినోద్ నాయక్, సంతోష్‌నాయక్, వెంకటేష్‌నాయక్, జితేందర్‌నాయక్, రాజునాయక్, హరిబాబునాయక్ పాల్గొన్నారు.



తీజ్ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

పలువురికి ఆర్థిక సాయం

సంస్థాన్ నారాయణపురం : ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మండల కేంద్రానికి చెందిన పగిడిమర్రి వేణుకు 1994–95 పదోవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం రూ.1.10లక్షలు ఆర్థిక సాయం అందజేశారు.

గుండాల : మండల కేంద్రానికి చెందిన పాలడుగు అరవింద్ ఆదివారం మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, గ్రామ సర్పంచ్ చిందం వరలక్ష్మీప్రకాష్, మండల కోఆప్షన్ సభ్యుడు షర్ఫోద్దిన్, రామచంద్రయ్య, పి.వెంకన్న, మొగులయ్య, శేఖర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని జంగారెడ్డిపల్లె గ్రామానికి చెందిన శివరాత్రి ముత్యాలు, ఇద్దయ్య, ఈర్లపెల్లి శంకరమ్మ, పిసాటి మధుసూదన్ రెడ్డిలు ఇటీవల మృతి చెందారు. ఆదివారం పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శివరాత్రి ఎల్లమ్మ, శివరాత్రి శ్రీనివాస్, బద్దం నార్సింహ రెడ్డి, ఆలకుంట్ల రాజు, శివరాత్రి వెంకటేష్, శివరాత్రి నర్సింహ, ఆలకుంట్ల వెంకటేష్, వేణు, మల్లేశం పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని గంధమల్లకు చెందిన గడిపె శ్రీకాంత్, సాగలక్ష్మికి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యం ర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య రూ. 10 వేల రూపాయల ఆర్థికసాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు, గ్రామ అధ్యక్షుడు ఎల్లేష్ పాల్గొన్నారు.

లక్ష్మీప్రసన్నకు సన్మానం

వలిగొండ : మండల కేంద్రానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దివంగత మారగొని జంగాశ్ కూతురు మారగోని లక్ష్మీప్రసన్న నీట్ ఎంట్రెన్స్ పరీక్షలో 1137 ర్యాంకు సాధించింది. లక్ష్మీప్రసన్నను ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మారగొని పావని, మారగోని గోవర్దని, మొగుళ్ల శ్రీనివాస్, మాద శంకర్ గౌడ్, మన్యం ప్రకాష్ రెడ్డి, బల్మూరి నరేష్ రెడ్డి, ఉద్దగిరి సైదులు పాల్గొన్నారు.

రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి



జెండా ఎగురవేస్తున్న బొమ్మగాని ప్రభాకర్

మోత్కూరు : గీత కార్మికులు మృతి చెందితే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. గీత పనివారాల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని మున్సిపల్ కేంద్రంలోని కేఆర్ భవన్‌లో ఆదివారం చాపల అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఎంపీ ధర్మ భిక్షం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సొసైటీ ఏర్పాటు చేసి ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, బోలగాని సత్యనారాయణ, హరిశ్చంద్ర, ముత్యాలు, సత్తయ్య, ప్రభు యాదయ్య, యాదగిరి, వెంకట్, మల్లేష్, మాణిక్యం, మల్లేశం, మహేష్, సుదర్శన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.